# క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి

## (The churches of Christ Salute You)

"ఇశ్రాయేలులో తప్పిపోయిన గొఱ్ఱెల" కొరకు యేసు తన్నుతాను కాపరిగా అర్పించుకొనినాడు. అది అప్పటి అవసరత (మత్తయి 9:36). దేవుని రాజ్యమును గూర్చి బోధించిన తరువాత మరియు భూమిపై మూడు సంవత్సరములకు పైగా దేవుని రాజ్య లక్షణమైన నిత్యజీవమునకు మాదిరిగా జీవించిన తరువాత, ఆయన ప్రజలు నూతన జన్మ ద్వారా దేవుని రాజ్యమునకు మారు అవకాశమును ఇచ్చియున్నాడు (అపొ. కార్య 2:38; కొలొస్స. 1:13).

యేసు వాగ్దానము చేసినట్లుగా (లూకా 5:36-39), దేవుని రాజ్య నిర్వాహణకు సంబంధించి ప్రతిది నూతనపరచబడినది. క్రీస్తు రక్తమునందు వ్యక్తిగతము చేయబడిన క్రొత్త నిబంధన "క్రీస్తునందు" దేవుని ద్వారా స్థిరపరచబడినది. లూకా 22:20; హెబ్రీ. 8:10-12. యేసు యాజకత్వమును బట్టి వారు ప్రార్థనలో ధైర్యముగా దేవుని సింహాసన మును సమీపింపగలరు (అపొ. కార్య. 2:42; 4:24; 12:5; హెబ్రీ. 4:14-16). వారి ఉత్తరవాదిగా ఆయన దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు (అపొ. కార్య. 7:56; 1 యోహాను 2:1).

అపొస్తలులు, పరిశుద్ధాత్మ, ప్రజలు దేవుని సత్యము విన్నారన్న నమ్మిక కలిగించి నారు. దేవుని వాగ్దానములు, నిబంధనలు నెరవేర్చబడినవి. ఇది ఆయన సంఘమునకు పునాది వేసినది. బోధల ద్వారా సంఘసభ్యులు ఉన్నత జీవిత లక్ష్యమునకు రూపాంతరము చెందినారు (అపొ. కార్య. 2:42; 20:32; రోమా 12:2). ప్రతి సంఘ సభ్యుడు, సభ్యురాలు "ఫలములు ఫలించుటలో" తమ్మును తాము పరీక్షించుకొను అవకాశము ఇవ్వబడినారు. బాప్తిస్మమిచ్చు యోహాను, యేసు ఈ విషయమును గూర్చి స్పష్టముగా నొక్కి చెప్పినారు (లూకా 3:9; 8:15; 13:6-9; అపొ. కార్య. 26:20).

పరిశుద్ధపరచబడినవారు జీవాధిపతి ద్వారా బోధింపబడినారు (అపొ. కార్య. 2:47; 3:15). విశ్వాసులు తమ విశ్వాసమును అభివృద్ధిపరచుకొనుట కొరకు దేవుని రాజ్యము బోధింపబడినది. వారి మారుమనస్సునందు వారు నూతన నిబంధనను అంగీకరించినారు; కాబట్టి, రాజ్యము యొక్క జీవనియమములు వారి నూతన "ఆత్మ"ను వివరించినవి. సంఘ సభ్యుల "ఆత్మ"లోనికి దేవుని రాజ్యము వచ్చినది (లూకా 17:20, 21). పరిశుద్ధపరచబడుటగా లేక ఆత్మీయ ఎదుగుదలగా క్రైస్తవులలో దేవుని రాజ్య క్రమమును మనమర్థము చేసికొనవచ్చును. సామాజిక శాస్త్రజ్ఞులు ఈ క్రమమును తిరిగి సాంఘీకరింపబడుటగా వివరిస్తారు. ఒక వ్యక్తి ఒక దేశము నుండి మరొక దేశమునకు వలస వెళ్ళినప్పుడు ఇది శాశ్వతముగా సంభవించవచ్చును.

పరిశుద్ధాత్మ ప్రతి క్రైస్తవునిలోను జీవిస్తాడు (లూకా 11:13; యోహాను 7:37-39; అపొ. కార్య. 2:38, 39; 5:31). జీవములో ఆయన వారిని నడిపించినాడు; పునరుత్థా నమందు క్రొత్త శరీరమును ఇస్తాడన్న నమ్మిక కలిగించినాడు; దేవుని కుమారులుగా వారి క్రొత్త గుర్తింపునందు వారితో సాక్ష్యమిచ్చినాడు మరియు దేవునితో వారి సంభాష ణలో సహాయం చేస్తాడు. దయచేసి రోమా ఎనిమిదవ అధ్యాయము చదవండి.

ప్రతిక్రైస్తవుడు మృతుల పునరుత్థానము పొందుదురని స్థిరముగా చెప్పబడినది (అపొ. కార్య. 4:2; 23:6; 24:15,21; 26:8). పరలోకములో వారి భవిష్యత్ గృహమును భద్రపరచుకొనుటకు, దేవుడు వాటిపై గృహనిర్వాహకత్వము ఇచ్చిన భౌతిక వస్తువులను ఉపయోగిచుటకు ఇది వారికి ధైర్యమిచ్చినది (లూకా 9:59-62; 16:9-12; అపొ. కార్య. 4:32; 18:1-3). దేవుని రాజ్యము వారిలో ఉండుట వలన; "చెదరిపోయినవారు సువార్తవాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి." అపొ. కార్య. 8:4

తరువాత క్రైస్తవులని పిలువబడిన ప్రజలు వెంటనే యేసు కేంద్రిత ప్రేమ పూర్వక సహవాసమును అభివృద్ధి చేసుకొనినారు. వారు వారి ఆహారమును ఒకరితో ఒకరు పంచుకొనినారు (అపొ. కార్య. 2:46; 4:32, 36). ఇతర సంఘ సభ్యుల భౌతిక అవ సరతల పట్ల జాగ్రత్త కలిగియుండు మనస్సు వారి వ్యక్తిత్వమునందు ఒక ఉద్రేక వైఖరి అయినది (మత్తయి 5:4,7). వారి దుఃఖము, దయగల వైఖరులు వారి వ్యక్తిత్వ భాగము అయినవి. ఈ గుణము కలిగిన జీవము యేసు ద్వారా బోధింపబడినది మరియు అది సంఘ సభ్యులలో అభివృద్ధి చెందినది (అపొ. కార్య. 11:29; 20:1-6; 24:17; రోమా 15:26,27)

యేసు కట్టిన ఈ సంఘము వారములో మొదటి రోజున అందరూ కూడివచ్చి సిలువపై యేసు మరణమును జ్ఞాపము చేసికొను సవాలును అంగీకరించినది (అపొ. కార్య. 2:42; 20:7; లూకా 22:19,20). వారు దేవుని "ఆత్మతో సత్యముతో" ఆరాధించినారు (యోహాను 4:24). యేసు అపొస్తలులకు "యెరూషలేములోను యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని" ఆజ్ఞ ఇచ్చెను (అపొ. కార్య. 1:8). "నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నింటిని గైకొనవలెనని." (మత్తయి 28:20) సంఘమునకు బోధించమని ఆయన వారికి చెప్పినాడు. ఆయన గురి దేవుని ప్రజల ఆరాధనను మెరుగుపరచుట కాదు, అయితే ఆయన అది కూడా చేసినాడు.

"క్రీస్తునందు" అను వేదాంతమును ఎఫెసులోని సంఘమునకు వ్రాసిన తన పత్రికలో అపొస్తలుడైన పౌలు ఈ మాటను వాడిన విధమును బట్టి అర్థము చేసుకొన వచ్చును. "క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను." ఎఫెసీ. 2:6

తన ప్రజల కొరకు దేవుని ద్వారా నియమింపబడిన ప్రభుత్వము ప్రత్యేకమైనది. ప్రతి సంఘములోను ఒకరికంటె ఎక్కువమంది పెద్దలు నియమింపబడిరి (14:23; 20:28,29). ప్రత్యేకమైన అర్హతలతో ఇది ఒక కార్యాలయము (1 తిమోతి 3:1-7; తీతు 1:5-9).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రపంచమంతట సంఘము కొరకు బోధకులు పునాది వేయునట్లు యేసు చేసిన వాటి జాబితా వ్రాయుము.
2. అధిపతి మరియు రక్షకునిగా యేసు పనికి, అపొస్తలుల అధికారము మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎలా విలువ నిచ్చినవి?
3. "రూపాంతరము చెందుట" మరియు "ఫలించుట" అను పదములు యేసు కట్టిన సంఘమునకు ఎలా సంబంధించియున్నవి?
4. క్రొత్త నిబంధన అనగా నేమి? ఒక వ్యక్తి ఎప్పుడు క్రొత్త నిబంధనను అంగీకరిస్తాడు?
5. యేసు కడుతున్న సంఘములో నిజంగా మనకు సభ్యత్వముందని చెప్పినప్పుడు, ప్రతి సంఘ సభ్యునిలో జరుగుతున్న దాని యొక్క గురి లేక సారాంశము ఏమిటి?
6. హెబ్రీ పత్రిక పదకొండవ అధ్యాయములో పేర్కొనబడిన విశ్వాసులైన ప్రజల జాబితాలో పరిశుద్ధాత్ముడు నివసించుట సాధ్యము కానప్పుడు; క్రైస్తవులలో నివసించుట ఎందుకు సాధ్యమైనది?
7. మన భౌతిక మరణము తరువాత క్రైస్తవులకు వాగ్దానము చేయబడి అనుగ్రహింప బడిన విషయాలు, మనను ఇప్పుడెలా బలపరుస్తాయి?
8. పై ప్రశ్నలకు ఇవ్వబడు జవాబులు; విశ్వాసియైన ప్రతి క్రైస్తవుడు "నశించిన దానిని వెదకి రక్షించుటకు" సమర్పించుకొన్నాడని ఎలా తెలియజేస్తాయి?
9. సంఘము కొరకు ఏ గురి అతి బలముగా నొక్కి చెప్పబడినది?
   ఎ. సంఘ కూడిక యొక్క ఆరాధన నిర్వాహణ.
   బి. ప్రతి సభ్యుని ఆత్మీయ ఎదుగుదల మరియు నశించిన దానిని వెదకి రక్షించుట.
10. పై ప్రశ్నలో నీ జవాబుకు, ఏ విధమైన నాయకత్వము సరిగా పనిజేస్తుందనిపిస్తుంది?
    ఎ. కాపరి నాయకత్వము. బి. జీతము తీసుకొను బోధకుడు.
11. క్రీస్తు శరీరములో అవయవముగా నిన్ను బలపరచుటకు "దేవుని రాజ్యము మీలో ఉన్నది" అను ఉద్దేశము ఎలా పనిజేస్తుంది?
12. విశ్వాసుల ప్రియమైన మరియు ఒకరి పట్ల ఒకరికి శ్రద్ధగల సహవాసము, మన వ్యక్తిగత ఆత్మీయ ఎదుగుదల కొరకు ఎలా పనిజేస్తుంది?
13. ఈ పాఠమునందలి లేఖనములలో వివరించబడిన క్రీస్తు సంఘము, మతశాఖల వారు అనుసరించు అవే మార్గదర్శకముల ద్వారా పనిచేస్తున్న ఇప్పటి క్రీస్తు సంఘం ఎలా వ్యత్యాసమైనవి?
14. ఎఫెసీ సంఘమునకు వ్రాసిన తన పత్రికలో పౌలు వాడిన "క్రీస్తునందు" రాజ్యము, సంఘ ఇతర ఉద్దేశములతో పాటు "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" అను దానితో ఎలా కలుస్తున్నాయి?

    దీనిని సంఘమునకు సొంతపేరుగా పౌలు ఉపయోగించలేదని దయచేసి గమనించండి. సాతాను రాజ్యములో నుండి దేవుని రాజ్యములోనికి విశ్వాసులను ఎవరు పిలిచినారో దానిని గురించి ఇది చెబుతుంది (అపొ. కార్య. 26:18). తన సొంత రక్తముతో ఎవరు దానిని కొన్నారో దానిని గురించి ఇది చెబుతుంది. (అపొ. కార్య. 20:28).